వైఎస్ఆర్-అన్నమయ్య



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త



సోమవారం 23 జూన్ 2025

## సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన జగన్ రాజు

రాజంపేట జూన్ 22 ప్రభాతవార్త



బాధిత కుటుంబాలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఉందని టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు అన్నారు. ఆదివారం తన కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాదిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అన్నం నాగలక్ష్మి కుటుంబ సభ్యులకు 81,897 రూపాయల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి విద్యాసంస్థల అధినేత రమణ, రాజంపేట టౌన్ క్లస్టర్ ఇంచార్జ్ కొల్లిరెడ్డి నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, పలువురు టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యక్తిపై కత్తితో దాడి... నగదు అపాహరణ....

**ముద్దనూరు, జూన్ 22, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని సోంపల్లి గ్రామ సమీపంలో మామిడికాయల వ్యాపారం నిమిత్తం బెంగళూరు పట్టణం నుంచి సుమారు నాలుగు లక్షల పదివేల రూపాయలు నగదు ను తీసుకొని సొంత గ్రామానికి మూలే లక్ష్మి రెడ్డి ద్విచక్ర వాహనంపై వస్తూ ఉండగా ఆదివారం రాత్రి ఒక వ్యక్తి ద్విచక్ర వాహనాన్ని ఆపి, ఎక్కడికి వెళుతున్నావు అని అడుగుతున్న సమయంలోనే మరో ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు అతని దగ్గరికి వచ్చి కత్తితో బెదిరించి తలకు, చాతి దగ్గర కత్తితోదాడి చేసి అతని దగ్గర ఉన్న నగదును దొంగలించినట్లు బాధితుడు వివరించారు. బాధితుడు స్థానికులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి స్థానికులు చేరుకుని 108 వాహనంలో ప్రొద్దుటూరు ప్రభుత్వ వైద్య శాలకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.



# బీసీల ఆత్మీయ నేస్తం తెలుగుదేశం పార్టీ

### కార్పెంటర్ల సమస్యలు పరిష్కరిస్తా.. టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు





రాజంపేట జూన్ 22 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలకు వెన్నెముకగా నిలిచిందని, చేతి వృత్తుల వారికి ఆదరణ పథకం ద్వారా సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కూడా టిడిపి దేనిని జిల్లా అధ్యక్షులు జగన్మోహన్రాజు అన్నారు. ఆదివారం స్థానిక బ్రహ్మంగారిమఠం దేవస్థానంలో కార్పెంటర్ల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ పట్టణంలోని కార్పెంటర్ల కు అండగాలిస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు కార్పెంటర్లు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఇంటి పట్టాలు, ఇండ్లు లాంటి మోలిక వసతులు కల్పించాలనే వారి కోరిక మేరకు వారికి తగిన న్యాయం చేస్తానని తెలిపారు.అంతేకాకుండా బీసీలు పార్టీకి వెన్నుముక లాంటి వారని, అలాంటి వారికి పార్టీ తో పాటు తాను కూడా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.పార్టీ మద్దతుదారులకు అండగా ఉండడమే తన పని అన్నారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి విద్యాసంస్థల అధినేత రమణ, రాజంపేట టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ కొల్లిరెడ్డయ్య నాయుడు, కార్పెంటర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వడ్ల అంజిబాబు ఆచారి, ఉపాధ్యక్షులు సాంబ శ్రీనివాసులు, సెక్రటరీ మనీ ఆచారి, ట్రెజరర్ చంద్ర ఆచారి, జాయింట్ సెక్రెటరీ చంద్రమోళి ఆచారి, సుబ్రహ్మణ్యం నాయుడు, వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ కమిటీ సభ్యులు, పట్టణంలోని కార్పెంటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రాజును కార్పెంటర్ల సంక్షేమ సంఘం సన్మానించింది.



## తిరుచి వాహనంపై శ్రీవారు

బద్వేలు అర్బన్, జూన్ 22, ప్రభాతవార్త

బద్వేల్ పట్టణంలోని సిద్దవటం రోడ్డులో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహితం శ్రీ వెంకటేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయం పంచమ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీవారు భక్తులకు తిరుచి వాహనంపై దర్శనం ఇచ్చారు. ఇందులో భాగంగా మొదట చతుర్థానార్చన ,లక్ష్మి హయగ్రీవ హోమము వేద స్వస్తి తీర్థప్రసాద వినియోగాలు జరిగాయి. స్వామి వారి ఊరేగింపు వెంట కోలాటం, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి ఊరేగింపులో పలువురు భక్తులు మంచినీరు వారు పోసి కొబ్బరికాయ సమర్పించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు, ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, మాలేపాటి సుధాకర్, సిరిగిరి నారాయణ, సుబ్బరాయుడు, తెల్లనాగుల రాజా, చిందుకూరి వరప్రసాద్, పత్తి హరీష్, సత్తారు జగదీష్, నాగరత్నమ్మ రమణమ్మ రాజ్యలక్ష్మి వల్లం కొండు ధనలక్ష్మి ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు వ్నల్ల కొండు వెంకటరమణ,జి, అంకయ్య, పెంచల రెడ్డి, సిద్దయ్య, బాలిరెడ్డి అంకయ్య, వెంకటసుబ్బయ్య, వెంకటరమణ, బండారు సురేష్ బాబు, కుప్పం సుధాకర్, అనీత్ సిరిగిరి నారాయణ, భార్గవ్‌తో పాటు పలువురు కమిటీ సభ్యులు ప్రత్యేక ప్రసాదాలను అందజేశారు.



# ఉద్యానవన పథకానికి... ఉపాధి పథకం తోడు..



రాజంపేట జూన్ 22 ప్రభాతవార్త

కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఉపాధి పథకానికి ఉద్యానవన పథకం తోడు కావడం రైతులకు వరంగా పేర్కొనవచ్చు. ప్రధానంగా సన్న చిన్న కారు రైతులకు ఈ పథకం ఎంతో ప్రయోజనకరం. అన్నిటికంటే ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ చిన్న కారు సన్న కారు రైతులకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా మారింది. ఉద్యానవన పంటల తోడ్పాటు పూల తోటలో కూడా సాగుకు నూరు శాతం సబ్సిడీ ఈ పథకం ద్వారా పొందవచ్చు. కరువు పిడత ప్రాంతాల్లో ఈ పథకం అమలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేశాయి. కుటుంబానికి ఐదు ఎకరాల లోపు సొంత భూమిలో ఉన్న ఎవరైనా ఈ పథకానికి అర్హులే. జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో ఈ పథకం ద్వారా 30 మండలాల్లో 5000 ఎకరాల ఉద్యానవన పంటలు సాగు చేయాలని లక్ష్యంతో అటు ఉద్యానవన శాఖ అధికారులు, జిల్లా యంత్రాంగం పక్క ప్రణాళికతో ఏర్పాటు చేస్తోంది. ఇప్పటికే 318 దరఖాస్తులు అందినట్లు ఉద్యానవన శాఖ ప్రకటించింది. ఇంకా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పళ్ళతోటల పెంపకానికి మూడు సంవత్సరాల పాటు వివిధ దశల్లో అయ్యే ఖర్చు రైతు ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తుంది. జిల్లాలో ఉపాధి హామీ పథకంలో పళ్ళతోటలు మరియు పూల తోటలు పెంపకానికి, రైతుల భూములు గుంతలు తీయడానికి ,మొక్కలు కొనుగోలు చేయడానికి, మొక్కలు నాటడానికి ,సంరక్షణకు, నీరు పోసేందుకు నూరు శాతం ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తుంది. ఉద్యానవన పంటలకు ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రైతులకు వరంగా మారింది. పళ్ళమొక్కల కొనుగోలు నుంచి పంట దిగుబడి వచ్చేవరకు వివిధ దశలో అయ్యే మొత్తం ప్రభుత్వం భరించడం ఈ పథకంలో కీలకం. ఇప్పటికే 550 మంది రైతులను గుర్తించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఆ రైతులకు అవగాహన కూడా కల్పించారు .ఈ విధానం ద్వారా రైతులకు ఎంతో ఊతమిచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి.

### మొక్కలు నాటిన అప్పటి నుంచి... మూడేళ్ల వరకు భరోసా...!!

ఉద్యానవన పంటలు సాగు చేసేందుకు భూమి దూకి తినడం మొక్కలు కొనుగోలు చేయడం రవాణా పొలంలో గుంతలు చేయుటకు నాటేందుకు అయ్యే కూలీల ఖర్చులు కూడా ఈ పథకం ద్వారానే అందిస్తారు. ఒక్కొక్క ముక్క సంరక్షణకు వేసవిలో సుమారు పది రూపాయల నుంచి 20 రూపాయలు సహాయం అందిస్తారు పాదులు తీసి నీటిని పెట్టుకునేందుకు అదనంగా మరో 3500 ఇస్తారు ఈ మొత్తాన్ని మస్టర్ల రూపంలో హాజరుకు అనుగుణంగా ఇస్తారు ఉద్యానవన పంటలు సాగు తీసిన దగ్గర నుంచి రెండు లేదా మూడు వేల వరకు రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తూ ఉంటారు.

### రైతులకు ఈ పథకం వరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

ఉద్యానవన పంటల సాగుకు ఉపాధి హామీని వర్తింపజేయడం రైతు లకు వరం లాంటిదని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. ఒక్కొక్క రైతు 5 ఎకరాల్లో పంటలు సాగు చేసుకోవచ్చని తెలిపారు. రైతులకు మామిడి కొబ్బరి దానిమ్మ సపోటా జామ చీని నిమ్మ డ్రాగన్ ఫ్రూట్ అవకాడ పండ్ల తోటలు సాగు చేసుకోవచ్చని పేర్కొన్నారు. అంతే కాకుండా గులాబీ, మల్లెపూల తోటలకు కూడా సాగు చేయవచ్చని తెలిపారు, మునగ తోటలుకూడా ఈ పథకం ద్వారా పెంచేందుకు అవకాశం ఉందని తెలిపారు. రైతులు తమ పొలాల్లోనే పనిచేసుకుంటూ ఉపాధి పొందవచ్చు అంతేకాకుండా ఉద్యానవన పూల తోడ్లు సాగు ద్వారా ఆదాయం పెంచుకోవచ్చు అన్నారు. పంట చేతికొచ్చే వరకు ప్రభుత్వమే ఖర్చు భరిస్తుందని తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు ఆయా మండలాల ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తులు నమోదు చేసుకోవాలని కోరారు.

### పార్టీ కోసం పనిచేసిన వారికే

# పదవులు ఇవ్వాలి

**అధిష్టానం ఆదేశాలు తూచా తప్పకుండా పాటించాలి**

రాజంపేట జూన్ 22 ప్రభాతవా ర్త

తెలుగుదేశం పార్టీ అధిష్టానం కార్యకర్తలే సుప్రీమ్ అని మహానాడులో ప్రకటించిందని ,ఇదే నినాదాన్ని రానున్న పార్టీ కమిటీల ఎంపికలో ప్రతిబింబించేలా ఉండాలని నేతలు పేర్కొన్నారు. అప్పుడే పార్టీ పట్ల నమ్మకం, విధేయత ఉంటుందని స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక ఆర్ఎంపీ అతిథంలో రాజంపేట మండల కమిటీ ఎన్నికపై పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం జరిగింది. రాజంపేట టీడీపీ మండల అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్య నాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మండలంలోని మండల కమిటీ సభ్యులు 25 పంచాయతీల నుంచి గ్రామ కమిటీ అధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూతు కన్వీనర్లు సీనియర్ నాయకులు హాజరయ్యారు. బూతులలో కే ఎస్ ఎస్ తొందరగా పూర్తి చేయాలని నిర్ణయించడం జరిగింది. బూతు, గ్రామ కమిటీలలో సిన్సియర్ కార్యకర్తలకు, యువతకు ప్రధాన్యత ఇచ్చి కమిటీలు నిర్ణయించాలని కోరారు. అధిష్టానం ఆదేశించిన ప్రకారం అబ్జర్వర్ల సమక్షంలో కమిటీలు వేస్తారని తెలియజేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సంస్థాగత ఎన్నికల పరిశీలకులు సంగరాజు వెంకటేశ్వరరాజు, రాష్ట్ర క్షత్రియ సంఘం డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు , పార్లమెంటు అధ్యక్షురాలు అనసూయమ్మ, మాజీ మండల అధ్యక్షులు బాపనయ్య నాయుడు, బాశినేని వెంకటేశ్వర్లు నాయుడు పాల్గొన్నారు.

# తనలా ఉన్నవారికి ఉపాధి ఇస్తూ..



**ఒక్క అవకాశమివ్వండి. నా శరీరానికే సమస్య. నా మెదడుకు కాదు.. ఇంటర్వ్యూకు వెళ్లిన ప్రతిసారి అక్కడివారికి దిశా పాండ్యా చెప్పే మాటే ఇది! అయినా 17 తిరస్కరణలు తప్పలేదు. అలాంటి తను ప్రముఖ సంస్థల్లో పనిచేసింది. అథ్లెట్‌గా గుర్తింపు తెచ్చుకుంది. తనలా సమస్య ఉన్నవారికి ఉపాధి అవకాశాలూ చూపిస్తోంది. ఇంతకీ ఎవరీమె? ఎమిటామె సమస్య !**

నాన్న సలహా మేరకు డిజెబిలిటీ సర్టిఫికెట్ తెచ్చుకుందామని గవర్నమెంట్ ఆఫీసుకి వెళ్లింది దిశ. ఒక కళ్లు లేని అమాయిని సాయమడిగితే తన దఖాస్తునీ పూర్తిచేసింది. అప్పుడా అమ్మాయి 'మీ సమస్యేంటి' అనడిగితే నేను 'మరుగుజ్జు' అని సమాధాన మిచ్చింది దిశ. అర్థం కాలేదా అమ్మాయి దీంతో 'నా కాళ్లూ చేతులూ మిగతావారి కంటే చిన్నగా ఉంటాయని చెప్పింది దిశ. దానికామె అవయవాలన్నీ బాగానే పనిచేస్తున్నాయి కదా! అలాంటప్పుడు నీకు నువ్వు లోపమున్న వ్యక్తిగా ఎందుకు చెప్పుకొంటున్నావ్ అనడిగిందట. ఆలోచనలో పడిన దిశ సర్టిఫికెట్ తీసుకోకుండానే వెనుదిరిగింది. దిశ ఎత్తు 4.2అడుగులే. ఈమెది ముంబయి. జన్యులోపం కారణంగా అలా పుట్టింది. ఆటలన్నా, డాన్స్ అన్నా ప్రాణం. కానీ స్కూల్లో తోటివిద్యార్థులు చేర్చుకునేవారు కాదు. పెద్దయ్యేకొద్దీ పరిస్థితి మరీ దారుణంగా మారింది. ఏం చేసినా ఏడిపించేవారు. బయటికి వెళ్లాలంటేనే భయపడేది. ఈ క్రమంలో కాలేజీలో ఫెయిల్ అయ్యింది.

**ఆటల్లోనూ అడుగుపెట్టి ....** ఆమె అమ్మానాన్నలదీ ఇదే సమస్య. అయినా కూతురిని అన్నింటా ప్రోత్సహించే వారు. అలాంటిది ఆమె ఫెయిల్ అయ్యేసరికి తండ్రి దిగులుపడ్డాడు. ఆయన్నలా చూడలేకపోయింది దిశ. అందుకే ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రాఫిక్ డిజైనింగ్ చేసింది. ఆపై డిగ్రీ పూర్తయ్యింది. రెండు డిగ్రీలతో మంచి ఉద్యోగం ఖాయం. నాన్న ముందు గర్వంగా నిలబడొచ్చు అనుకుంటే.. అర్హతలన్నీ సరే కానీ.. మీరు ఉంటే ఇతరులు ఇబ్బందిగా ఫీలవుతారు అని తిరస్కరించేవారు. అర్హత ఉన్నా రూపం కారణంగా తిరస్కరించడంతో కుంగిపోయింది. దీంతో ఆమె తండ్రి మనకీ డిజెబిలిటీ సర్టిఫికెట్ ఇస్తారు. దాంతో అయినా ప్రభుత్వోద్యోగం పొందొచ్చు. ప్రయత్నించు అన్నారట. కానీ ఆ కళ్లు లేని అమ్మాయి మాటతో దాన్ని వదిలి సొంతంగా ఉద్యోగం ప్రయత్నించింది దిశ. హెచ్‌డిఎఫ్‌సీ, బిస్లరీ వంటి ఎన్నో సంస్థల్లో గ్రాఫిక్ డిజైనర్‌గా పనిచేసింది. ప్రస్తుతం రిచ్స్ ఇండియా క్రియేటివ్ హెడ్. అనుకోకుండా రైల్లో పరిచయమైన మరో వ్యక్తి స్ఫూర్తితో త్రో బాల్‌లో రాణించింది. నేషనల్ పారా బ్యాడ్మింటన్ ప్లేయర్, మారథాన్లలోనూ పాల్గొంటోంది.

**వారికి సాయపడాలనే...** తనలా ఎంతోమంది ఇబ్బంది పడటం గమనించంది దిశ. వాళ్లకి సాయపడాలని 2018లో లిటిల్ పీపుల్ ఇండియా (ఎల్‌పిఐ) ప్రారంభించింది. దీనిద్వారా మరుగుజ్జులకు ఉద్యోగాలు, క్రీడల్లో అవకాశాలను చూపిస్తోంది.

## కలమల్లపై బూడిద వర్షం

**- ఆర్టీపీపీ కాలుష్యానికి గ్రామస్థుల విలవిల**

**ప్రొద్దుటూరు క్రైం, జూన్ 22, ప్రభాతవార్త:**

జిల్లాలోని ఎర్రగుంట్ల మండలం కలమల్ల గ్రామం ఇప్పుడు బూడిదతో మూతబడుతోంది. ఆకాశం నుంచి కురుస్తున్నదేమీ వర్షం కాదు అది బొగ్గు దహనపు ధూళి. రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్ (ఆర్టీపీపీ) నుంచి వెలువడుతున్న కాలుష్య మేఘాలు ఇప్పుడు ప్రజల ఇంటికే దిగొస్తున్నాయి. ఇంటి పైకప్పుడు మీద నుంచే ప్రారంభమైంది. ప్రతి ఉదయం ఇంటి ముంగిటకే దిగొస్తున్నాయి. ఇంటి పైకప్పు మీద నుంచే ప్రారంభమైంది. ప్రతి ఉదయం ఇంటి ముంగిలి వదిలి ఇంటి పైకప్పు పైకి తొంగి చూసిన ప్రతి ఒక్కరికి ఎదురయ్యే దృశ్యం బూడిదతో నిండిపోయిన పైకప్పు. నీటి ట్యాంకు, తాగునీటిలో బూడిద చేరిపోవడం ఆ తరవాత పిల్లలకు దగ్గు, వృద్దులకు శ్వాస ఇబ్బందులు, స్త్రీలకు అనిర్వచనీయ బాధలు. పాత్రలు కడుగుతుంటే బూడిదనే ఎక్కువగా వస్తోందంటున్నారు స్థానిక గృహిణులు. ఇలా అయితే పూట గడవడమే కష్టమవుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బూడిదతో నిత్య జీవితం తారుమారు అవుతోంది. తాగునీటిలో బూడిద కలవడంతో అనేక కుటుంబాలు ఆరోగ్య సమస్యల భయంతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. ఇల్లు మాత్రమే కాదు, ఊరు మొత్తం బూడిద వాణే పోషిస్తోంది. గ్రామస్థుల ప్రశలకు ఎవరి వద్ద సమాధానాలు లేవు. ఆర్టీపీపీ అధికారులు కాలుష్య నియంత్రణ చర్యలు ఎందుకు తీసుకోలేకపోతున్నారు. ప్రభుత్వ ప్రతినిధులు ఎందుకు స్పందించరు. కాలుష్య నియంత్రణ మండలి పరిశీలన చేసి నివేదిక ఇవ్వాల్సిన బాధ్యత ఎప్పుడు నిర్వర్తిస్తారు. తక్షణమే కాలుష్య నివారణ చర్యలు బూడిద ప్రభావితులకు వైద్య సేవలు ప్రజలకు పరిహారం, పునరావాసం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ బూడిద వర్షం కాసేపటి సమస్య కాదు. ఇది జీవన గతి మార్చే విషం. ప్రభుత్వ ప్రతినిధులు ఇప్పటికైనా స్పందించాలని కోరుతున్నారు.

## వికసిత్ సంకల్ప సభ సమావేశం

పెనగలూరు జూన్ 22 ప్రభాతవార్త

రైల్వేకోడూరు నియోజవర్గం బిజెపి పెనగలూరు మండల అధ్యక్షులు కోనేటి రెడ్డి కృష్ణ రాయల్ అధ్యక్షతన ముఖ్య అతిథులుగా అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రం రాజు సురేష్ రాజు రాష్ట్ర మైనారిటీ మోర్చా ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్ అన్నమయ్య జిల్లా ఆర్టికల్చర్ మాజీ కన్వీనర్ మరియు అభియాన్ కో కన్వీనర్ తోట శ్రీనివాసులు పాల్గొని భారతీయ జనతా పార్టీ దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా వికసిత భారతదేశపు అమృతకాలం సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమానికి 11 సంవత్సరాల కాలంలో ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా చేపట్టిన వివిధ కార్యక్రమాలు, దేశ ప్రగతికి మరియు రక్షణ, విద్యా, వైద్య రంగాల వృద్ధిలో ఎన్,డి, ఎ, ప్రభుత్వం అవలంబించిన విధానాలను గడప గడపకు చేరువ చేసే ప్రక్రియలో భాగంగా అందరితో వికసిత్ భారత్ 2047 ప్రతిజ్ఞ కూడా చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోనేటి రెడ్డి కృష్ణ రాయల్, మాట్లాడుతూ 11 సంవత్సరాల పాలనలో దేశ భద్రత ఆర్థిక వ్యవస్థ పటిష్టం చేశారు మరియు భారతదేశ జిడిపి నాలుగో స్థానాన్ని చేరడం అనేది చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిలు పి మోహన్ యాదవ్, టీ వెంకటరమణ, మండల ఉపాధ్యక్షుడు సోమేశ్వర్ల చంద్రమోహన్, ఇనుగోల పద్మయ్య, ధనుష్, హరి,కోనేటి శ్రీనివాసులు, పి అజిత్ యాదవ్, శివ, టి రమేష్, ఎస్ జ్యోతిష్ కుమార్, టి రామచంద్రయ్య, టి అరుణ్, సునీల్, లక్ష్మీదేవి, ఎం సుబ్బరాయుడు, ఎస్ శ్రీనివాసులు, శంకర్‌రెడ్డి, పెద్ద ఎత్తున మహిళలు మరియు కార్యకర్తలు, గామ ప్రజలు ముఖ్యమైన్న నాయకులు పాల్గొన్నారు.

## కక్ష సాధింపులో కూటమి ప్రభుత్వందే పై చేయి

రైల్వేకోడూరు రూరల్, జూన్ 22 ప్రభాతవార్త



అధికారంలో ఉన్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం కక్ష సాధింపులో పై చేయిగా పనిచేస్తున్నదని రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డికి వస్తున్న ప్రజాదరణ చూడలేక పార్టీకి సంబంధించిన నాయకులపై కక్ష సాధింపుతో పలు రకాల హింసాత్మకమైన కేసులను నమోదు చేసి పైశాచికంగా ఆనందపడుతున్నారన్నారు. మంగంపేటలో పనిచేస్తున్న చిరు ఉద్యోగులను కక్ష గట్టుకుని తీసివేసి వారి కడుపులు కొట్టి పరిపాలన చేస్తున్నదన్నారు. ఇందులో పనిచేస్తున్న కార్మికులందరూ కోర్టుకు వెళ్లిన వారికి ఎటువంటి భరోసా ఇవ్వకుండా ప్రభుత్వ హామీలను పూర్తిగా విస్మరించిందన్నారు. అనంతరం పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న నూతనంగా నిర్మిస్తున్న రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జిని పరిశీలించిన వేగవంతంగా పూర్తి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, అన్నమయ్య జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు యలగ చర్ల శివప్రసాద్ రెడ్డి, కోడూరు ఉపసర్పంచ్ తోట శివ సాయి, మైనార్టీ నాయకులు వైయస్ అన్వర్ భాష, కరిముల్లా, కవు రెడ్డి సిద్దయ్య, రాఘవ రాజుపురం ధ్వజారెడ్డి యువజన సంఘం సుదర్శన్ రాజు, సుబ్బరామరాజు, సలీం, ఆర్ వి రమణ, కొప్పల శంకరయ్య బూంపల్లి నాగరాజు, ఆంజనేయులు, గౌతమ్‌రెడ్డి రమణారెడ్డి రాజారెడ్డి సర్పంచులు నాయన హరికృష్ణ రెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్య రాజు, దార్ల చంద్రశేఖర్, యజ్ఞం చంద్రశేఖర్ రామకృష్ణ శెట్టిగుంట షఫీ అనంతరాజుపేట షఫీ, కోడూరు మస్తాన్ నందా బాల, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గునిశెట్టి రమేష్, మేడా వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## మిగిలి ఉన్న సీట్లకు కౌన్సిలింగ్

రామాపురం జూన్ 22 ప్రభాతవార్త

రామాపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల కళాశాల 5వ తరగతిలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ బైపిసి గ్రూపుల్లో మిగిలి ఉన్న సీట్లకు ఈనెల26న 5వ తరగతి లో మిగిలిన సీట్లకు 27న ఉదయం తొమ్మిది గంటలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల కళాశాల చిన్న చౌకు కడప కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాఠశాల కళాశాలల డిసిఒ ఉదయశ్రీ తెలియజేశారు రామాపురం గురుకుల పాఠశాల కళాశాలలో అర్హత పరీక్షరాసిన ఆసక్తి కలిగిన విద్యార్థులు హాజరు కావలసినదిగా కోరారు.

## ఒంటికాలిపై నిలబడి వినూత్న నిరసన

### 19వ రోజు కొనసాగిన కార్మికుల సమ్మె



ఒంటికాలుపై నిరసన చేస్తున్న మున్సిపల్ కార్మికులు

మదనపల్లె, జూన్ 22 ప్రభాతవార్త :

ఒంటికాలిపై నిలబడి మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు వినూత్న తరహాలో నిరసన వ్యక్తం చేశారు. ఆదివారం సమ్మె కార్యక్రమంలో భాగంగా 19వ రోజు ఒంటికాలిపై నిలబడని కార్మికుల సమ్మె కొనసాగింది. ఈ సమ్మె కార్యక్రమంలో జేపసి నాయకులు ఎంఎస్.కన్నయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు పూర్తిస్థాయిలో విధులు బహిష్కరించి సమ్మెకు దిగుతారన్నారు. ఇందులో భాగంగానే సబ్‌కలెక్టర్, డిఎస్‌పి, మున్సిపల్ కమీషనర్‌లకు సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటిల్లోనూ 49రోజులుగా శాంతియుత సమ్మె నిరసన చేస్తున్నా ప్రభుత్వం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తోందన్నారు. ప్రభుత్వం ఇంజనీరింగ్ కార్మికులకు అన్యాయం చేస్తున్నదన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా, ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు కూడా రాకుండా అన్యాయం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరుజిల్లా ఇంజనీరింగ్ కార్మికులు జేపసి అధ్యక్షులు ఎస్‌కె.రెడ్డప్ప, జేపసి నాయకులు ఎంఎస్ ఎస్.కన్నయ్య, నాగరాజు, గోపాల్‌క్రిష్ణ, సజార్‌కుమార్, మహేష్, ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.

## హాజ్‌యాత్రికులకు తిరుగు ప్రయాణంలో స్వాగతం



ఎమ్మెల్యేను ఆహ్వానిస్తున్న దృశ్యం

మదనపల్లె, జూన్ 22 ప్రభాతవార్త :

నియోజకవర్గ నుంచి హాజ్ యాత్ర (మక్కా)కు వెళ్ళి యాత్రను ముగించుకొని మదనపల్లెకు విచ్చేస్తున్న వారికి స్వాగతం పలకనున్నట్లు ఏపి హాజ్ ఛైర్మెన్ హసీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ హాజ్ యాత్రికులు యాత్రను ముగించుకొని మంగళవారం ఉదయం బెంగుళూరుకు వస్తున్నారని, అనంతరం నేరుగా మదనపల్లెకు విచ్చేస్తున్న సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే షాజహాన్‌బాషాను మర్యాదపూర్వకంగా ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్సీ బీటినాయుడు, టిడిపి మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నామినేటెడ్ పదవుల్లో కురబలకు ప్రాధాన్యత ఇవ్వాలి

### ఏపి కురబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు



సమావేశంలో మాట్లాడుతున్న జబ్బల శ్రీనివాసులు

మదనపల్లె, జూన్ 22 ప్రభాతవార్త :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నామినేటెడ్ పదవుల్లో కురబ కులానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఏపి కురబ, కురుమ, కురవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు కోరారు. ఆదివారం మదనపల్లె మండలం టిడ్కోగృహాల సమీపంలోని గాయత్రి పార్క్‌లో ఏపి కురబ సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో కురబకుల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాల్సిన సమస్యలు, కురబసంఘం రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ యువత, మహిళా, ఉద్యోగుల కమిటీ ఏర్పాటు తిరుపతిలనో కనకదాస విగ్రహం ఏర్పాటు ఆవిష్కరణ,కమ్యూనిటి భవనానికి స్థలం కేటాయింపు విషయం పై ప్రభుత్వ పెద్దలను కలవడం తదితర అంశాలపై అంశాలపై విస్తృతంగా చర్చించారు. 9ఏళ్ళుగా రాష్ట్ర కమిటీ అనేక వ్యయ ప్రయాసాలకు ఓర్చి కురబ కుల అభివృద్ధికి రాజకీయ ఎదుగుదలకు కృసి చేస్తోందన్నారు. రెండు నెలల్లో తిరుపతిలో కనకదాస విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని, విగ్రహవిష్కరణకు రాష్ట్ర వ్యాప్తంగా కురబల కులస్థులు హాజరై విజయవంతం చేయాలన్నారు. సమావేశంలనో భాగంగా కురబ యువత కమిటీని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏపి కురబ సంఘం జనరల్ సెక్రటరీ లింగమూర్తి, ట్రెజరర్ విఠల్‌గౌడ్, వైస్ ప్రెసిడెంట్స్ కె.నాగేశ్వర్‌రావు, కె.రెడ్డికుమార్, సెక్రటరీ వి.వెంకటరమణ, కురబ యువత రాష్ట్ర అధ్యక్షులు కాటమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ, ఉపాధి కల్పించడం అభినందనీయం

ప్రొద్దుటూరు, జూన్ 22, ప్రభాతవార్త



పట్టణంలో జక్కా జ్యోతి ఫుడ్స్ నెలకొల్పి ఎంతో మంది మహిళలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న జట్కా జ్యోతికు అధినేత జట్కా పెద్దన్న ఆలోచన అభినందనీయమని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వైయస్ జబిఉల్లా ప్రశంసలు కురిపించారు. అనంతరం జక్కా జ్యోతి ఫుడ్స్ అధినేత జక్కా పెద్దన్న మాట్లాడుతూ తమ సంస్థ కార్యకలాపాల గురించి ప్రజలకు ఇది వరకే పరిచయమని, ప్రస్తుతం గాంధీ రోడ్డులో సూపర్ మార్కెట్ ఏర్పాటు చేసిన తరహాలోనే త్వరలోనే మరో 3 సూపర్ మార్కెట్‌లు పట్టణంలో ఏర్పాటు చేసి, మరింత మందికి ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో జక్కా జ్యోతి ఫుడ్స్ సీఈఓ జక్కా జ్యోతి, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## కుల ఉన్మాదులను గుర్తించి అరెస్ట్ చేయాలి




నినాదాలు చేస్తున్న దృశ్యం

పీలేరు జూన్ 22 ప్రభాతవార్త :

నియోజకవర్గంలోని కలికిరి పట్టణంలో అఖిలభారత్ మాల సంఘాల జేఏసీ యువ నాయకుడు మలతోటి నరేష్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశంలో జరిగింది. సమావేశంలో మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన కుల ఉన్మాదాలను గుర్తించి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక పాత్రికేయులతో మాట్లాడుతూ కె. వి పల్లి మండలం హౌసింగ్ కాలనీ ఏర్పాటు చేయడంతో కొంతమంది దళితులు ఇంటి నిర్మాణం కోసం పునాదులు వేసి ఆ కాలనీ ఆవరణంలో అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించేవారని, బుధవారం రాత్రి గుర్తుతెలియని కుల ఉన్మాదులు అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేయడం చాలా బాధాకరం విషయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దోషులను గుర్తించి కఠిన శిక్ష విధించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత మాల సంఘాల జేఏసీ నాయకులు గుర్రం నారాయణ, నక్క వెంకట్ రమణ, తీ. దామోదరం, బి సురేంద్ర, కోటపాటి రెడ్డమ్మ, ఊటుపల్లి రమణ, కొప్పు గంగులమ్మ, రామకృష్ణ, పాటూరు దామోదరం, రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## జిప్సం ఇచ్చి రైతులను ఆదుకోవాలి

పీలేరు జూన్ 22 ప్రభాతవార్త :



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వేరుశనగ పండిస్తున్న రైతులకు జిప్సం సెబ్సిడీ రూపంలో ఇచ్చి ఆదు కోవాలని అన్నమయ్య జిల్లా పీలేరుకు చెందిన ప్రకృతి వ్యవసాయ నిపుణులు బోధిషా వలి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చంనాయుడును కోరారు. ఆంధ్ర రాష్ట్రంలో ప్రతి సంవత్సరం ఖరీఫ్ సీజన్లో సుమారు 120 లక్షల ఎకరాల్లో (46 లక్షల హెక్టార్లలో) వేరుశనకు సాగుతోందని అన్నమయ్య జిల్లాలో సుమారు లక్ష ఎకరాల్లో (48 వేల హెక్టార్లలో సాగుతోందని గడిచిన కొన్ని సంవత్సరాలలో ఖరీఫ్ సీజన్లో వాతావరణ మార్పుల వలన ఆశించినంత దిగుబడి రాకపోవడమే కాకుండా నాణ్యమైన పంట రైతులకు అందడం లేదని అన్నారు. కావున ఈ సంవత్సరంలోనైనా రాష్ట్రంలోని రైతులకు సబ్సిడీపై జిప్సం అందించి రైతులను ఆదుకోవాలని ప్రకృతి వ్యవసాయ నిపుణుడు బోధిషా వలి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

### ఫీజుల దోపిడీకి

## విద్యాశాఖధికారుల వత్తాసు

ఎడ్యుకేషన్ జూన్ 22 ప్రభాతవార్త

ఉమ్మడి జిల్లాలో కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యంలు విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రుల మభ్యపెట్టి డొనేషన్ల రూపంలో లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారని అయినా విద్యాశాఖ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని పిడియస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న ఆరోపించారు. సీబిఎస్‌ఈ,వసతి గృహాల,ప్లే స్కూల్స్ అనుమతి లేకపోయిన నిర్లక్ష్యం వహిస్తున్నారని, వైయస్సార్ కడప, అన్నమయ్య జిల్లాలో ఉన్న కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పాఠశాల విద్యాశాఖ నిబంధనలు విరుద్ధంగా విద్యార్థులకు అర్హత పరీక్షలు నిర్వహించి, సిబిఎస్‌ఈ అనుమతి లేకపోయినా, ఉన్నట్లు చెబుతూ ప్లే పాఠశాలలు గుర్తింపు లేకుండా కొనసాగుతున్నాయని అదేవిధంగా వసతి గృహాలు అనుమతి లేకపోయినప్పటికీ సొంతంగా వసతి గృహాలు నిర్వహిస్తున్నారన్నారు. పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాంలు పేరుతో అధిక ధరలు విక్రయాలు జరుపుతున్న జీఎస్టీ, విజిలెన్స్, ఏసీబీ అధికారులు మామూలు మత్తులో మునిగిపోయారని ఆరోపించారు. కావున జిల్లా కలెక్టర్లు స్పందించి ఫీజుల దోపిడీ అడ్డుకట్ట వేసి ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ అన్నమయ్య జిల్లా పిడిఎస్‌యు నాయకులు మహేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## మండలానికి పచ్చి రొట్ట విత్తనాలు మంజూరు

మైదుకూరు, జూన్ 22, ప్రభాతవార్త:

మండల పరిధిలోని రైతులు పచ్చిరొట్ట విత్తనాలు కోసం పేర్లు నమోదు చేసుకోవాలని మండల ఏ ఓ ఈ బాల గంగాధర్ రెడ్డి గారు పేర్కొన్నారు. మైదుకూరు మండలానికి 100 క్వింటాలు జీలుగాలు కేటాయించడం జరిగిందన్నారు. జీలుగలు పూర్తి ధర 1230/రూ (10కేజీ) సబ్సిడీ ధర 615/రూ (10కేజీ)రైతు వాటా615/రూ(10కేజీ). 23 వ తేదీ నుండి రైతు నమోదు ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు. సోమవారం యస్ .మైదుకూరు రెవెన్యూ గ్రామం మరియు యన్.మైదుకూరు రెవెన్యూ గ్రామాల రైతులు నమోదు ప్రక్రియ కి రావాలని తెలిపారు. అన్నలూరు, శివపురం రైతులు వారి వారి రైతు సేవకేంద్రంలో నమోదు చేయించు కోవాలన్నారు.

## టిడిపి బలోపేతం కోసమే క్షేత్రస్థాయిలో కమిటీల ఏర్పాటు

ప్రొద్దుటూరు జూన్ 22 ప్రభాతవార్త




నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సంస్థాగతంగా బలోపేతం చేయడం కోసం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డి తెలిపారు ఆదివారం సాయంత్రం స్థానిక అభ్యాస జూనియర్ కాలేజీ ఆవరణలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ స్థానిక కమిటీల ఏర్పాటు ప్రక్రియను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో బూతు కమిటీలతో పాటు యూనిట్ క్లస్టర్ మండల గ్రామ పట్టణ కమిటీలు ఉంటాయని అంతే కాకుండా జిల్లా స్థాయిలో కూడా ప్రొద్దుటూరు నియోజకవర్గం నుండి కమిటీలలో ప్రాతినిధ్యం ఉంటుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం సమయాన్ని వెచ్చించి ప్రజలకు సేవ చేసేవారు ముందుకు వచ్చి తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కమిటీలలో ప్రాతినిధ్యం వహించాలంటే కచ్చితంగా కుటుంబ సాధికారిక కమిటీలో (కె ఎస్ ఎస్) సభ్యుడై ఉండాలన్నారు. ఈ కేఎస్ఎస్‌లను ప్రతి 60 కుటుంబాలకు ఇద్దరిని నియమిస్తామన్నారు ఆ ప్రక్రియ ఇప్పటికే సుమారు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామ కమిటీలకు సంబంధించి గ్రామ నాయకులు తగిన పేర్లను సూచించి తక్షణమే పంపించాలని కోరారు. రెండు మూడు రోజులలో కమిటీల పేర్లన్నీ తమ దగ్గరకు వస్తే నియోజకవర్గం ఎన్నికల పరిశీలకుల సమక్షంలో పార్టీ అధిష్టానానికి పంపిస్తామన్నారు. టిడిపి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ బాధ్యత తీసుకునే వాళ్ళు పార్టీ కోసం సమయం కేటాయించవలసి ఉంటుందని అలాంటి వారే పార్టీ కమిటీలలో బాధ్యత తీసుకోవాలని కోరారు రాష్ట్ర టిడిపి కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి మాట్లాడుతూ ఎవరు అసంతృప్తికి గురికావాల్సిన అవసరం లేదని ప్రతి ఒక్కరికి ఎక్కడో ఒకచోట పదవులను కేటాయిస్తామని హామీ ఇచ్చారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అన్ని స్థానాలను కైవసం చేసుకునేలా అందరూ కృషి చేయాల్సి ఉంటుందన్నారు. కావున ఎవరికైనా పదవులు పొందాలని ఆసక్తి ఉంటే వెంటనే నాయకుల దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య ముగ్గురు ఎన్నికల పరిశీలకులు ప్రసాద్, నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి వి ఎస్ ముక్తియార్, ఇవి సుధాకర్ రెడ్డి నల్ల బోతుల నాగరాజు మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేతాజీ సిద్ధాంతాలే ఈ దేశానికి ప్రత్యామ్నాయం

ఎడ్యుకేషన్ జూన్ 22 ప్రభాతవార్త :

నేతాజీ సుభాష్ చంద్రబోస్ 1939 జూన్ 22న స్థాపించిన అఖిలభారత ఫార్వర్డ్ బ్లాక్ AIFB పార్టీ 86 వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కడప ఐటిఐ సర్కిల్ లో పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి AIFB రాష్ట్ర కార్యదర్శి జాల జయవర్ధన్ అధ్యక్షత వహించగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పి,వి, సుందర రామరాజు ప్రసంగించారు. 1939 సంవత్సరం జూన్ 22వ తేదీన నేతాజీ సుభాష్ చంద్రబోస్ కుల మతాలకు అతీతమైన, అంతరాలు లేని సమ సమాజ స్థాపన కోసం, బావ భౌతిక వాదాలకు అతీతమైన, ప్రకృతి వాద విధానంతో మనిషి జీవనం సాగాలని, దేశభక్తితో కూడిన దేశాన్ని మార్చాలి! దేశాన్ని రక్షించాలి! ప్రకృతి వనరులను ప్రజలకు పంపిణీ చేయాలని వారుకోరారు. అదే విధంగా విద్య వైద్యం ప్రభుత్వ రంగంలోనే జరగాలని,, ఆశించేవారు.పతాకావిష్కరణ అనంతరం కేకు కట్ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో AIFB జిల్లా కన్వీనర్ రాజేంద్రప్రసాద్, జిల్లా నాయుకులు అఖిల్ మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోపిదిన్నెలో జూదరుల పై దాడి.

తంబళ్లపల్లె జూన్ 22 ప్రభాతవార్త ః

తంబళ్లపల్లె మండలం గోపి దిన్నె పంచాయతీ కె.బి. తండా సమీపంలో నిఓ చింత చెట్టు వద్ద నలుగురు జూదరులు పేకాట ఆడుతుండగా సమాచారం అందుకున్న తంబళ్లపల్లె పోలీస్ స్టేషన్ ఎ.ఎస్.ఐ నరసింహులు తన సిబ్బందితో దాడి చేశారు. అందులో మల్లికార్జున, సురేంద్ర, నాగరాజు లను అదుపులోకి తీసుకోగా నరసింహులు అనే వ్యక్తి పారిపోయినట్లు చెప్పారు. వారి వద్ద నుండి 2000 సొమ్ము రికవరీ చేసి కేసు నమోదు చేస్తున్నట్లు ఏ ఎస్ ఐ నరసింహులు విలేకరులకు తెలిపారు.

## రోటావేటర్‌లో కాలు పడి రైతుకు గాయాలు

మదనపల్లె క్రైమ్, జూన్ 22 ప్రభాతవార్త.



రైతు పొలం పనులు చేస్తుండగా ప్రమాదవసాత్తు కాలు రోటావేటర్‌లో పడటంతో గాయపడ్డాడు. బి. కొత్త కోట మండలం కొత్తపల్లికి చెందిన బయ్యారెడ్డి (38) వ్యవసాయం చేసుకొని జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం తన పొలం లో రోటవేటర్‌తో పొలం చదును చేస్తున్నాడు. ఈ క్రమంలో రోటవేటర్ లో ఉన్న చెత్తను లాగే ప్రయత్నం చేస్తుండగా, యంత్రం అదుపుతప్పి ఉన్నట్టుండి ముందుకు కదిలింది. దీంతో బయ్యారెడ్డి కాలు ప్రమాదవశాత్తు రోటావేటర్‌లో చిక్కుకుపోయింది. కాలు యంత్రంలో పడటంతో తీవ్ర గాయాలపాలైన బయ్యారెడ్డిని వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించారు. అయన కుడి కాలు పూర్తిగా కట్ ఐపోయింది. అయన పరిస్థితి విషమంగా ఉండటం తో మెరుగైన వైద్యం కోసం బెంగళూరు కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పూర్వపు విద్యార్థుల అపూర్వ కలయిక.



తంబళ్లపల్లె జూన్ 22 ప్రభాతవార్త ః

తంబళ్లపల్లె జడ్పీ హైస్కూల్లో 1989, 90. విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వపు విద్యార్థుల అపూర్వ కలయిక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆదివారం జడ్పీ హైస్కూల్లో అలనాటి హై స్కూల్ హెడ్మాస్టర్ సిద్ధారెడ్డి, డ్రాయింగ్ టీచర్ వెంకటరమణ, సాయి ప్రసాద్ లను విద్యార్థులు ఘనంగా స్వాగతించారు. వారికి పాదావందనం చేసి పూలమాలలు, దుశ్శాలవులతో ఘనంగా సత్కరించారు. నాడు మీరు పెట్టిన విద్యాభిక్ష ద్వారా నేడు మేము ఈ స్థాయిలో నిలవడానికి మీరే కారణం అని పూర్వపు ఉపాధ్యాయులను విద్యార్థులు కొనియాడారు. అనంతరం విద్యార్థులు తమ క్షేమ సమాచారాలు, పూర్వపు కలయిక, నేటి పరిస్థితి పై చర్చించుకున్నారు. అనంతరం విద్యార్థులు గ్రూప్ ఫోటో దిగి స్నేహితులు ఆనందంగా గడిపారు.

## వికసిత భారత్ సంకల్ప సభ

రామసముద్రం జూన్ 22 ప్రభాతవార్త

మండలలో వికసిత భారత్ సంకల్ప సభ బిజెపి మండల అధ్యక్షుడు ఇంజమ్ ఆనంద నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ వికసిత భారతదేశపు అమృతకాలం సేవ, సూపరిపాలన, పేదల సంక్షేమానికి 11 సంవత్సరాలు పూర్తి అయిందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారని భారత దేశాన్ని అభివృద్ధి పథం లో నడిపిస్తున్నారని ఆయన ఒక శక్తి అని బిజెపి నాయకులు కొనియాడారు.అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బండి ఆనంద్ జిల్లా ఉపాధ్యక్షులు బిజెపి కృష్ణమూర్తి, అసెంబ్లీ కన్వీనర్ భగవాన్, ఇంజం ఆనంద్, కొండప్ప, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## నేడు చెరువులో చేపల వేలం

దువ్వూరు, జూన్ 22, ప్రభాతవార్త:

దువ్వూరు, చింతకుంట చెరువులకు సంబంధించి చెరువులో ఉన్న చేపలను 23వ తేది సోమవారం వేలం వేస్తున్నట్లు మత్స్యశాఖ అధికారి బాలరాజు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను దువ్వూరు చెరువుకు సంబంధించి దువ్వూరు గ్రామ సచివాలయంలోనూ, చింతకుంట చెరువుకు సంబంధించి చింతకుట గ్రామ సచివాలయం నందు చేపల వేలంపాట జరుగుతుందన్నారు. ఈ వేలం పాటలో పాల్గొనే వారు నిర్ణీత రుసుము చెల్లించి పాల్గొనాలని కోరారు.

## మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన



సిద్ధవటం, జూన్, 22 ప్రభాతవార్త

మండలంలోని మాధవరం, గ్రామంలోని హెల్త్ కేర్ క్లినిక్ నందు ఆదివారం, కడప, అర్జున్ హాస్పిటల్ వారిచే నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ఉప్పరపల్లి, భాకరాపేట,, మాధవరం, గ్రామాలకు చెందిన,100 మందికి పైగా ఉచిత మెగా వైద్య శిబిరానికి పేషెంట్లు రావడంతో విశేష స్పందన లభించింది ఈ సందర్భంగా డాక్టర్ అర్జున్ కుమార్ మాట్లాడుతూ మాట్లాడుతూ, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పేషెంట్లు ఎక్కువ శాతం నమోదు అయ్యాయని, జ్వరము, ఒళ్ళు నొప్పులు విరోచనాలు ఉన్న పేషెంట్లను గుర్తించి రక్త నమూనాలు సేకరించామని మా వైద్యశాలలో ఎల్లవేళలా అత్యవసర కేసులకు కడప, అర్జున్ వైద్యశాలలో చికిత్సలు అందుబాటులో ఉన్నాయని గర్భిణీలకు సంబంధించి ప్రత్యేక వసతులు ఏర్పాటు చేశామని తెలిపారు ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ వైద్య అధికారి, శిరీష, డాక్టర్ లక్ష్మీనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదం

### మహిళ మృతి మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

మదనపల్లి క్రైమ్, జూన్ 22 ప్రభాతవార్త.



రామసముద్రం మండలంలోని చెంబాకూరు బలిజి పల్లె వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని శనివారం అర్ధం రాత్రి దిగువపల్లె కు చెందిన ఎం.లక్ష్మీనరసమ్మ(65) మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రామసముద్రం మండలం చంబకూరు పంచాయతీ దిగువపల్లికి చెందిన నారాయణస్వామి భార్య లక్ష్మీనరసమ్మ (65 ), కృష్ణమ్మ (74), శ్రీనివాసులు (55) లు ద్విచక్ర వాహనంలో మదనపల్లి మండలం పనసునాకులకుంటకు వెళుతుండగా, బలిజిపల్లి ఏసీ గోడౌన్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో లక్ష్మీనరసింహ అక్కడికక్కడే మృతి చెందగా, మిగిలిన ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వీరిద్దరిని 108 వాహనంలో మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించగా చికిత్సలు చేసిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని తిరుపతికి రిఫర్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 2వ సారి వరించిన మైనార్టీ అధ్యక్ష పదవి

కలికిరి, జూన్ 22, ప్రభాతవార్త:



కలికిరి మండలం మహల్‌కు చెందిన మున్వర్ అలీని కలికిరి మండలం తెదేపా మైనార్టీ అధ్యక్షుడిగా 2వసారి పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి నియమించారు. మున్వర్ అలీ నల్లారి కుటుంబానికి వీరవిధేయుడు. గత 25 సంవత్సరాలుగా నల్లారి కుటుంబం ప్రథమ అనుచరుడిగా ఉంటూ వారి విజయానికి విశేష కృషి చేస్తూ వస్తున్నారు. గతంలో కూడా పీలేరు ఎమ్మెల్యే విజయానికి మున్వర్ అలీ ఎంతో కృషి చేశారు. తెదేపా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా గ్రామాల్లో పని చేస్తున్నారు. దీంతో ఆయన్ను మరో సారి కలికిరి మండల తెదేపా మైనార్టీ అధ్యక్షుడిగా నియమించడం జరిగింది. ముస్లిం మైనార్టీలకు సంబంధించిన సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా, మసీదుల అభివృద్ధికి ప్రభుత్వం నుంచి వచ్చేలా చేయడం, ముస్లిం మైనార్టీ సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చి మసీదుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడంలో అలీ కృషి చేశారు. ఈ సందర్భంగా మున్వర్ అలీ మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే ఆదేశాలతో కలికిరి మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో తెదేపా బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని మున్వర్ అలీ పేర్కొన్నారు.

## వాహనాల తనిఖీ



మైదుకూరు, జూన్ 22, ప్రభాతవార్త:

వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్స్ బెల్ట్ ధరించి వాహనాలు నడపాలని కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు వాహనాల తనిఖీల చేపట్టి ఫైన్ తో పాటు పలుగురికి సలహాలు సూచనలు ఇచ్చిన అర్బన్ సీఐ కె రమణారెడ్డి, అంతేకాకుండా యువకులు త్రిబుల్ రైడింగ్, అధిక స్పీడ్, మద్యం తాగి నడపకూడదని పలువురికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాయితీపై జీలుగ విత్తనాలు

దువ్వూరు, జూన్ 22, ప్రభాతవార్త:

మండల పరిధిలోని చింతకుంట, గుడిపాడు, అన్నపుసాత్ర పల్లె, ఎర్రబల్లె, మాసనపల్లె గ్రామాలకు సంబంధించి సోమవారం నుండి 50శాతం సబ్సిడీతో జీలుగ విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి అమర్‌నాథ్ రెడ్డి తెలిపారు. ఈ విత్తనాలు కావలసిన రైతులు రైతు సేవా కేంద్రాల వద్దకు వెళ్లి తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. అవసరమైన వారే విత్తనాలు కొనుగోలు చేయాలని అన్నారు. అవసరం లేని వారు విత్తనాలు కొనుగోలు చేసి దుర్వినియోగం చేస్తే అటు తర్వాత వారికి ఎటువంటి పథకాలు రావని అన్నారు. కేజీ ధర 123 రూపాయలు కాగా సబ్సిడీపై రూ.61.50 ఇస్తున్నట్లు తెలిపారు.

## పీఎం సూర్యఘర్ యోజన పథకాన్ని

# ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి




సూర్య ఘర్ పథకం గురించి వివరిస్తున్న అధికారి



సమావేశానికి హాజరైన విద్యుత్ శాఖ సిబ్బంది

**పులివెందుల,జూన్22, ప్రభాతవార్త:**

ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకాన్ని ప్రతి ఒక్క విద్యుత్ వినియోగదారులు వినియోగించుకోవాలని విద్యుత్ శాఖ డీఈ ప్రసాద్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని స్థానిక డివిజను కార్యాలయంలో ఆదివారం ప్రజా కళా వేదిక వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే రాయితీతో మీ ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకొని విద్యుత్ బిల్లును కూడా ఆదా చేసుకోవచ్చని అలాగే ఈ ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని దరఖాస్తు చేసుకోవాలంటే సుమారు రెండు లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని అందులో 78,000 ప్రభుత్వ రాయితీ ఇస్తుందని మరియు బీసీలకు అదనంగా 20వేల రూపాయలు రాయితీ ఇస్తుందని మిగతావారు కూడా ఈ పథకానికి దరఖాస్తు చేసుకుంటే తక్కువ వడ్డీకే బ్యాంకులు రుణాలు అందిస్తాయని తెలిపారు. అలాగే ఉచిత సూర్యకాంతిని సద్వినియోగం చేసుకోని విద్యుత్తు బిల్లును కూడా తగ్గించుకోవచ్చని అయితే రూఫ్ టాప్ సోలార్ పవర్ టెక్నికల్ నెట్ మీటరింగ్ సిస్టం ద్వారా కరెంట్ బిల్లు సుమారు 90 శాతం తగ్గించుకోవచ్చని సోలార్ ఉపయోగించడం వలన బొగ్గు ఆధారిత విద్యుత్తు తగ్గుతుందని దీనివలన సహజ వనరులను భావితరాల కొరకు పొదుపు చేసిన వాళ్ళం అవుతామని దీనివలన వాతావరణ కాలుష్యం తగ్గుతుందని సౌరశక్తి నిరంతరం ఉత్పత్తి అయ్యే శక్తి కాబట్టి దీని నిర్వహణ ఖర్చు చాలా తక్కువ అవుతుందని ప్రారంభంలో పెట్టుబడి మాత్రం ఉంటుందని సోలార్ అనుగ్రేడ్ నెట్ ద్వారా వ్యాపార రీత్య ఇన్స్టాల్ చేసుకున్న వారికి రాయితీ లేదని మీ పెట్టుబడిని 40 సంవత్సరాల లోపు తిరిగి పొందవచ్చని సోలార్ అన్ గ్రిడ్ సిస్టం ద్వారా మనం ఉపయోగించగా మిగిలిన విద్యుత్తును ఎలక్ట్రిసిటీ గ్రిడ్‌కు సోలార్ ప్యానల్స్ ఉపయోగపడుతుందని దీని జీవితకాలం సుమారు 25 సంవత్సరాలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ, ఏఈలు, లైనింగ్ ఇన్స్పెక్టర్లు, లైన్‌మెన్లు లు అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## బలిజలకు సముచిత స్థానం ఇవ్వాలి



**రాజంపేట జూన్22 ప్రభాతవార్త**

నియోజకవర్గంలో బలిజలకు సముచిత స్థానం కల్పించాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత బి.హరిప్రసాద్, రాష్ట్ర మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మోదుగుల పెంచలయ్య డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక తోట కళ్యాణ మండపంలో నియోజకవర్గ బలిజల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇటీవలే మరణించిన మాజీ ఎంపీ సుగవాసి పాలకొండ్రాయుడికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ గతంలో రాజంపేట అంటే బలిజలు శాసించే వారని తెలియజేశారు. క్రమేణా ఆ పరిస్థితి పోయిందన్నారు. ఇతర సామాజిక వర్గాల వారు సామాజికవర్గాన్ని అణగతొక్కేసే ప్రయత్నం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడును కలిసినప్పుడు రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జిగా తనకు అవకాశం ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. గతంలో కూడా తెలుగుదేశం పార్టీ బలిజలకు ఎంతో అండగా నిలిచిందని గుర్తు చేశారు. పాలకొండ్రాయుడు, రత్న సభాపతి, సి.రామచంద్రయ్య, పసుపులేటి బ్రహ్మయ్య నేతలకు ఎంతో మంచి అవకాశాలు కల్పించారని పేర్కొన్నారు. మోదుగుల పెంచలయ్య మాట్లాడుతూ ఇన్చార్జిగా తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. సామాజిక వర్గం అంతా ఏకతాటిపై నిలవాలని కోరారు. సమావేశంలో మాజీ ఆర్టీసీ జోనల్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, గీతాంజలి రమణ, న్యాయవాది కృష్ణ కుమార్, మన్నేరు వెంకటసుబ్బయ్య, గుగ్గిళ్ళ చంద్రమోళి, గునకల చిన్న, జిలకర మురళి, పూల భాస్కర్, బండారు బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేత జావిద్ లెవెన్ టీం



**పెద్దమండెం జూన్ 22 ప్రభాతవార్త**

పెద్దమండెంలో నిర్వహించిన క్రికెట్ మెగా టోర్నమెంట్ విజేతగా జావిద్ 11 టీం నిలిచింది రన్నర్గా అక్బర్ 11 టీం పాతూరు నిలిచింది జూన్ 1న ప్రారంభమైన ఈ టోర్నమెంట్ 14 టీములు పాల్గొన్నాయి అందులో ఫైనల్ కు చేరుకున్న టీం లో ఆదివారం జావిద్ అక్బర్ టైం లో తలపడ్డాయి మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న జావిద్ 11 టీం నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 183 పరుగులు చేసింది అలాగే చేజింగ్ చేయడానికి అక్బర్ టీం 15 ఓవర్లలో ఆల్ అవుట్ అయ్యి 123 పరుగులు మాత్రమే చేసి ఘోర పరాజ్యాన్ని మూటగట్టుకుంది. అనంతరం టోర్నమెంట్ స్పాన్సర్ టిడిపి నాయకులు బీటెక్ సుమన్ విన్నర్స్ కు కప్పును అందించి ప్రైస్ మనీ 22,000 చెక్కును అందించారు అలాగే రన్నర్స్ కు 12 వేల రూపాయల చెక్కును అందించారు జూన్ 1 నుంచి 22 వరకు జరిగిన ఈ టోర్నమెంట్ సజావుగా ఎలాంటి ఆటంకాలు లేకుండా ఆడారని అలాగే యువకులు చదువుతోపాటు ఆటల్లోనూ రాణించాలని కోరారు యువతకు ఆటల కన్నా చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అనంతరం ఆటలకు ప్రాధాన్యత ఇవలని సుమన్ కోరారు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ మ్యాన్ ఆఫ్ ద సిరీస్ అశోక్ కుమార్ దక్కింది ఈ టోర్నమెంట్ ఆర్గనైజర్ గా ఫారూఖ వ్యాఖ్యాతగా ఆలీ లు వ్యవహరించారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు చంద్రారెడ్డి గల్లా నారాయణ చింటూ కూటమి నాయకులు కార్యకర్తలు టీం నిర్వాహకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## ఎమ్మెల్యే షాజహాన్‌బాషా చేతుల మీదుగా

## రూ.350లక్షల సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



చెక్కులను అందజేస్తున్న దృశ్యం

**మదనపల్లె, జూన్ 22 ప్రభాతవార్త:**

సిఎం సభయనిధి కింద మంజూరైన రూ.3.50లక్షల చెక్కులను ఎమ్మెల్యే షాజహాన్‌బాషా చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఆదివారం కోళ్ళబైలు పంచాయితీ, జగన్‌కాలనీ, దిగువపల్లె, బాబుకాలనీ, అమ్మచెరువుమిట్ట వద్ద నివాసముంటున్న బాధితులకు సిఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు. గత ప్రభుత్వంలో కోళ్ళబైలు గ్రామ పంచాయితీ అభివృద్ధికి నోచుకోలేదని, కూటమి ప్రభుత్వంలో పంచాయితీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పేర్కొన్నారు. ఆదివారం కోళ్ళబైలు పంచాయిలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5వేల మంది ప్రజలు నివాసం ఉన్న ఈ పంచాయితీ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే సిసిరోడ్డు కోసం రూ.1.20లక్షలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. నాలుగేళ్ళలో పంచాయితీ అభివృద్ధికి కృషి చేసానతనని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## అరుదుగా కనిపిస్తున్న రాగుల పంట

**రామసముద్రం, జూన్ 22 ప్రభాతవార్త:**



రైతులు సాగుచేసిన రాగిపంట

మండలంలోని పలుగ్రామాల్లో ఒకప్పుడు అధికంగా పండిస్తుండేవారు. ఇప్పుడు రాను రాను రాగి పంట కనుమరుగవుతోంది. దీంతో రాగి సంగటి కోసం వినయోగించే రాగిపిండి ధర విపరీతంగా పెరుగుతోంది. రాగులు సాగు చేసే రైతుల సంఖ్య తగ్గిపోయింది. పక్కనే ఉన్నరాష్ట్రాలు తమిళనాడు, కర్నాటక ప్రాంతాల్లో ఖరీఫ్ సీజన్‌లో రాగుల సాగు ఎక్కువగా చేపడుతున్నారు. ఈ ప్రాంతాల్లో వేరుశనగ పంట అధికంగా సాగు చేస్తున్నారు. పలు గ్రామాల్లోని రైతులు ప్రతి ఏడాది బోర్ల కింద సాగు చేసేవారు. ఈరాగులు సంగటి, రొట్టెలకు వినియోగిస్తారు. ఇక్కడ రాగులు దొరకనందున కర్ణాటక రాష్ట్రం నుంచి అధిక ధరలకు కొనుగోలు చేసి దిగుమతి చేసుకొంటున్నారు. ఇలాంటి సంప్రదాయ పంటల సాగును రైతులు మక్కువతో చేట్టాల్సి సంగతిని గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## గుండ్లపల్లి చౌడేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు.

**తంబళ్లపల్లె జూన్ 22 ప్రభాతవార్త :**



తంబళ్లపల్లె మండలం గుండ్లపల్లి పంచాయతీ చంద్రాయిని చెరువు కట్టపై వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో చెట్ల వారి పల్లి సురేందర్ రెడ్డి, సుభాషిని దంపతులు సారధ్యంలో ఆలయ పూజారి కాలా నారాయణస్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి ఆదివారం పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు, కర్పూర హారతులు సమర్పించారు. ఉదయం చౌడేశ్వరి దేవి అమ్మవారికి మహిళలు భక్తిశ్రద్ధలతో బోణం సమర్పించి పూజలు నిర్వహించారు. పూజారి నారాయణస్వామి అమ్మవారి ప్రత్యేక శ్లోకాలు, పద్యాలు, ఆరాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి మధు నాయుడు, పెద్దప్పల్ల, ఎమ్మార్పీఎస్ వేటా మల్లికార్జున, మల్లికార్జున నాయుడు, గ్రామంలోని ప్రజలు పాల్గొన్నారు.

# సియాచిన్‌లో తొలి మహిళా ఆఫీసర్



మిలిటరీలో చేరాలనుకోవడమే ఓ సాహసమనుకుంటే.. ప్రపంచంలోనే అతి ఎత్తైన యుద్ధక్షేత్రం సియాచిన్‌లో విధులు నిర్వర్తించాలనుకోవడం ప్రాణాలను ఫణంగా పెట్టడమే! ఏ కాలమైనా–50 డిగ్రీల ఉష్ణోగ్రత, మంచు దుప్పటి కప్పుకొన్న కొండలు, ప్రమాదకరంగా విరిగిపడే కొండ చరియలు, శత్రుమూకలు ఎప్పుడు.. ఎటు నుంచి దాడి చేస్తాయో తెలియని పరిస్థితులు.. చేస్తే ఇలాంటి చోటే ఉద్యోగం చేయాలనుకుంది కెప్టెన్ సుప్రీత సిటీ. దేశ సేవకే తన జీవితాన్ని అంకితమివ్వాలని మూడేళ్ల క్రితం ఇండియన్ ఆర్మీలో చేరిన ఆమె. ఇటీవలే తన కలను నెరవేర్చుకుంది. ఆర్మీ ఎయిరడ్ డిఫెన్స్ దళం' నుంచి సియాచిన్ గ్లేసియర్‌లో విధులు నిర్వర్తించే అవకాశం దక్కించుకున్న చరిత్ర సృష్టించింది. సుప్రీతది మైసూరు. బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో డిగ్రీ పూర్తిచేసిన ఆమె.. అక్కడి జెఎస్ఎస్ లా కాలేజీలో న్యాయవిద్యను అభ్యసించింది. చిన్నతనం నుంచి ఆమెకు దేశభక్తి ఎక్కువ. దీనికి తోడు ఆమె కుటుంబంలో చాలామంది ప్రభుత్వోద్యోగాల్లో స్థిరపడిన వారే! ఇదే తనను దేశసేవ వైపు వచ్చేలా ప్రేరేపించిందంటోందామె.

**ఎన్‌సిసిలో చేరి...** నాది ప్రభుత్వోద్యోగ నేపథ్యం ఉన్న కుటుంబం. నాన్న తిరుమలేశ్. సబ్ స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. అమ్మ నిర్మల గృహిణి. మా తాతముత్తాతలూ ప్రజా సేవ చేసిన వారే. ఇలా వీళ్లను చూస్తూ పెరిగిన నేనూ.. పబ్లిక్ సర్వీస్‌లోకి రావాలనుకున్నా. పైగా నాకు చిన్నతనం నుంచి దేశ సేవ చేయడమంటే ఇష్టం. ఈ మక్కువతోనే స్కూల్లో ఉన్నప్పుడే ఎన్‌సిసిలో చేరాను. ఎన్‌సిసి ఎయిర్ వింగ్–సి' సర్టిఫికెట్ కూడా పొందాను. ఎన్‌సిసి క్యాడెట్‌గా పలుమార్లు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో 'కర్ణాటక–గోవా' దళానికి నాయకత్వం వహించా. 2016లో ఆలిండియా వాయు సైనిక్ క్యాంపునకూ ప్రాతినిథ్యం వహించా..' అంటోన్న సుప్రీతకు ఆటలన్నా భలే ఇష్టమట! ఈ క్రమంలోనే స్కూల్లో ఉన్నప్పుడే పలు క్రీడల్లో పాల్గొని సతా చాటిందామె.

**కఠోర శిక్షణతో రాటుదేలి..!** దేశ సేవ చేయాలన్న



మక్కువతో 2021లో ఇండియన్ ఆర్మీలో చేరిన సుప్రీత.. లెఫ్టినెంట్‌గా తొలి బాధ్యతలందుకుంది. అయితే అంతకంటే ముందు చెన్నైలోని ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలో కఠోర శిక్షణ తీసుకుందామె. రక్షణ రంగంలోకి వచ్చాకా ఆమె దృష్టంతా సియాచిన్ యుద్ధక్షేత్రం పైనే ఉండేది. అందుకే ఎప్పటికైనా ఇక్కడ విధులు నిర్వర్తించాలని లక్ష్యంగా పెట్టుకున్న సుప్రీత.. ఇక్కడి ప్రతికూల పరిస్థితుల్ని తట్టుకునేలా తన శిక్షణను కొనసాగించింది. ఇలా ఆమె ధైర్యసాహసాలు, సంకల్పానికి తగినట్లే అనంత్‌నాగ్, జబల్‌పూర్, లేహ్.. వంటి వ్యూహాత్మక ప్రదేశాల్లో శిక్షణ నిమిత్తం ఆమెను పంపించారు. ఆర్మీ అధికారులు, ఓ వైపు వాళ్ల అంచనాల్ని నిజం చేస్తూనే.. మరోవైపు విధుల్లో తెగువను ప్రదర్శించేదామె. ఇదే ఆమెను సియాచిన్ యుద్ధక్షేత్రంలో ఆఫీసర్ నియమించేలా చేసింది. తద్వారా 'ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ దళం' నుంచి సియాచిన్ గ్లేసియర్‌లో విధులు నిర్వర్తించే అవకాశం దక్కించుకున్న తొలి మహిళా ఆఫీసర్‌గా చరిత్ర సృష్టించింది సుప్రీత. ప్రపంచంలోనే అతి ఎత్తైన యుద్ధక్షేత్రంగా పిలిచే ఈ ప్రదేశంలో అత్యంత ప్రతికూల వాతావరణ పరిస్థితులుంటాయి. వీటికి తోడు శత్రు దాడులూ ఎక్కువే! ఇలాంటి ప్రదేశంలో పనిచేసినప్పుడే మన సత్తా ఏంటో తెలుస్తుందంటోంది డేరింగ్ ఆఫీసర్. ఇక గతంలో ఆర్మీలోని 'ఫైర్ అండ్ ఫ్యూరీ' దళానికి చెందిన కెప్టెన్ శివ చౌహాన్.. ఆ దళం నుంచి సియాచిన్ గ్లేసియర్‌లో విధులు నిర్వర్తించే అవకాశం అందుకున్న తొలి మహిళా ఆఫీసర్‌గా నిలిచింది.

**తొలి జంటగా ఘనత...** సుప్రీత భర్త జెర్రీ జ్లెయిజ్ ఇండియన్ ఆర్మీలో మేజర్‌గా పనిచేస్తున్నారు. అయితే ఈ ఏడాది రిపబ్లిక్ డే సందర్భంగా కర్తవ్య పథ్‌లో నిర్వహించిన కవాతులో వేర్వేరు బృందాల్లో సభ్యులుగా ఈ భార్యాభర్తలిద్దరూ పాల్గొన్నారు. తద్వారా ఈ ఘనత సాధించిన తోలి ఆర్మీ కపుల్‌గా నిలిచారు. గతేడాది జూన్‌లో వివాహం చేసుకున్న వీరిద్దరూ గతంలో ఎన్‌సిసికానయడెట్లుగానూ కర్తవ్య పథ్ కవాతులో పాల్గొ న్నారు. ఉద్యోగ రీత్యా వేర్వేరు ప్రదేశాల్లో విధులు నిర్వర్తిస్తోన్న మేము రిపబ్లిక్ పరేడ్‌లో భాగంగా కలిసి సాధన చేశాం.. మేమిద్దరం జీవితంలోనే కాదు.. దేశ సేవలోనూ భాగస్వాములవడం సంతోషంగా ఉంది.. అంటున్నారీ ఆర్మీ కపు.. అప్పట్లో ఈ జంట ఫొటోలు సోషల్ మీడియాలో వైరలయ్యాయి.


## వైకాపా నాయకులను పరామర్శించిన...



**పులివెందుల, జూన్ 22 , ప్రభాత వార్త:**

పట్టణంలోని పలు వార్డులలో అనారోగ్యం తో బాధపడుతున్న వైకాపా నాయకులను మున్సిపల్ ఇన్చార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డిలు ఆదివారం పరామర్శించారు. పులివెందుల మాజీ కౌన్సిలర్ నూరుల్లా కారు ప్రమాదంలో గాయాలు కావడంతో ఆయన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నూరుల్లా నివాసానికి వెళ్లి వారు ఆయనను పరామర్శించారు. వైకాపా నాయకుడు, 20వ వార్డు కౌన్సిలర్ భర్త నర్సారెడ్డి రెండు మోకాళ్ల ఆపరేషన్ చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయన నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. అలాగే క్రిస్టియన్ లైన్ లో ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందిన రత్నం (65) కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఖాదర్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్‌కు తరలించాలి



**వేంపల్లి: జూన్ 22 ప్రభాతవార్త:**

జూన్ 27న కృష్ణా నదీ యాజమాన్య బోర్డు సమావేశం జరగబోతు ఉంది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెండు అంశాల మీద దృష్టి కేంద్రీకరించాలి 1). కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని హైదారాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ కు తరలించాలి. విభజన చట్టంలో సెక్షన్ 85, సబ్ సెక్షన్ 1 ప్రకారం రాష్ట్ర విభజన జరిగిన 60 రోజుల లోపల కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయాలి. కానీ 11 సంవత్సరాలైనా తెలంగాణ రాష్ట్రంలోని హైద్రాబాద్‌లో ఉండడం శోచనీయం. ఈ కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్‌లో శ్రీశైలంలో గానీ, కర్నూలులో ఏర్పాటు చేసే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బోర్డుపై 27 వ తేదీ సమావేశంలో ఒత్తిడి చేయాలి 2). బచావత్ ట్రిబ్యునల్ నీటి కేటాయింపులు లేకుండా, కేంద్ర జల సంఘం, కృష్ణా నదీ యాజమాన్య బోర్డు, అపెక్స్ కౌన్సిల్ అనుమతులు లేకుండా ఎగువనా ఉన్న తెలంగాణ ప్రభుత్వం అక్రమంగా శ్రీశైలం రిజర్వాయర్ నుండి 90 టీఎంసీ లు ఎత్తిపోసే విధంగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును, 30 టిఎంసిలు ఎత్తి పోసే విధంగా డిండి ప్రాజెక్ట ను నిర్మిస్తుంది. ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే దిగువ నా ఉన్న ఆంధ్రప్రదేశ్ లో కృష్ణా డెల్టా, నాగార్జున సాగర్, వెలిగొండ, హంద్రనీవా, తెలుగుగంగ, గాలేరునగరి, ఎస్సార్బిసీ ప్రాజెక్టులకు నీరు అందక 48 లక్షల ఎకరాల సాగు భూమి, బీడు భూమి గా మారుతుంది. తాగునీటికి కటకట ఏర్పడుతుంది. పరిశ్రమలకు నీరు అందదు. ఒక్క మాటలో చెప్పాలంటే ఆంధ్రప్రదశ్ తార్ ఎడారి అవుతుంది. కాబట్టీ 27వ తేదీ జరగబోయే సమావేశంలో తెలంగాణ అక్రమ ప్రాజెక్టులను అడ్డుకునే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్ధవంతంగా కృషి చేయాలి.

# గ్రామాల్లో చిరుధాన్య విప్లవం



**చేయి చేయి కలిపితే చేతకానిది ఏముంటుంది? వీళ్లదీ అదేమాట. ఐదువేలమంది మహిళలు కాయగూరలు పండించి నగరాలకు ఎగుమతి చేశారు. ఫర్నిచర్ తయారుచేసి పట్టణాలకు పంపించారు. తాజాగా చిరుధాన్యాలని సామాన్యులకు చేరవచేస్తూ ఆరోగ్యానికి పట్టం కడుతున్నారు.** జనగామ జిల్లాలోని కాకతీయ మహిళా సహకార సంఘం ఏం చేసినా అది తోటివారికి స్ఫూర్తినిస్తూనే ఉంది.

కొవిడ్ తరవాత స్టేషన్‌ఘన్‌పూర్ ప్రాంతంలోని పల్లెల్లో ఒక కార్పొరేట్ సంస్థ సర్వే నిర్వహించింది, ఆశ్యర్యంగా ఒక్క తాటికొండ గ్రామంలోనే 600 బిపి, షుగర్ వ్యాధిగ్రస్థులున్నట్టు ఆ సర్వేలో తేలింది. ఈ విషయం తెలుసుకున్న కాకతీయ మహిళా సహకార సంఘం సభ్యులు.. అనారోగ్యం నుంచి కోలుకోవడానికి చికిత్సతో పాటు చిరుధాన్యాలతో స్వీట్లతో సహా అన్ని రకాల వంటలూ చేసు కోవచ్చని ముందుగా తమ సంఘ సభ్యులకే అవగాహన కల్పించారు. ఆ తరవాత నుంచీ మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ వంటిచోట్ల సేంద్రియ పద్ధతుల్లో పండించిన జొన్నలు, రాగులు, సజ్జలను నెలకోసారి లారీల్లో ఘున్‌పూర్ తెప్పించుకుంటున్నారు. సొంతంగా గిర్నీలు, మరమిల్లులు ఏర్పాటు చేసుకుని చిరుధాన్యాలని మర పట్టిస్తున్నారు. గ్రామాల్లో చిన్నచిన్న దుకాణాలు ఏర్పాటు చేసి బయటకన్నా పది రూపాయలు తక్కువకే పిండి, రవ్వ అమ్ముతు న్నారు. ప్రస్తుతం వీరు 75 గ్రామాల్లో ప్రతి నెలా జొన్న, రాగి, సజ్జ పండి, రవ్వలతోపాటు గోధుమలను విక్రయిస్తూ అరోగ్యానికి పట్టం కడుతున్నారు. ఇంతకీ వీళ్ల ప్రయాణం ఎలా ప్రారంభమైందంటే 22 ఏళ్ల నక్రితం గ్రామీణ మహళల శక్తిని ప్రపంచానికి చాటేందు వెంకటస్వామి స్టేషన్‌ఘన్‌పూర్ మండల కేంద్రంలో 12 మంది సభ్యులతో కాకతీయ మహిళా మాక్స్ లిమిటెడ్‌ను ఏర్పాటు చేశారు. వీరంతా నెలకు రూ.పది నుంచి రూ.50 వరకు పొదుపు చేస్తూ ఆర్థికంగా బలపడ్డారు. క్రమంగా వీళ్ల పొదుపు కోట్ల రూపాయలకు చేరుకుంది. అలా అలా ఒకరి నుంచి ఒకరు స్ఫూర్తి పొందుతూ 75 ఊళ్లలో 5200 మంది సభ్యులు ఈ సంఘంలో చేరారు. పొదుపు సొమ్ముతో మొదట వీళ్ల ఒక సూపర్ మార్కెట్ ప్రారంభించారు. ఆ తరవాత వ్యాపారంలో చురుకుగా ఉండేందుకు కంప్యూటర్ శిక్షణ తీసుకున్నారు., 2018లో సేంద్రియ కూరగాయలు పండించి హైదరాబాద్‌కు మొత్తంలో ఎగుమతి చేసేవారు. సంఘంలోని ఒంటరి మహిళలువడ్రంగం పనిలో శిక్షణ తీసుకున్నారు.గుమ్మాలు, కిటికీలు, డైనింగ్ టేబుళ్ల కంప్యూటర్ టేబుల్ చేసి ఉపాధి పొందుతున్నారు. అలా అంచెలంచెలుగాఎదుగుతున్న ఈ సంఘం ప్రస్తుతం చిరుధాన్యాల ఉత్పత్తులతోనూ దూసుకెళ్లోంది.

## 1100 సేవలను వినియోగించుకోండి..

### డీఆర్వో విశ్వేశ్వర నాయుడు..

**కడప జూన్ 22: ప్రభాతవార్త:**

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డిఆర్వో కోరారు.